మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం
శుక్రవారం, సెప్టెంబర్ 15, 2023 పేజీలు :




### 3 గంటల కరెంట్ చాలన్న

# కాంగ్రెస్ కావాలా..?

- బావుల కాడ మోటార్లకు మీటర్లు పెట్టాలంటున్న బిజెపి కావాలా..?
- 3 పంటలకు కరెంట్, నీళ్ళు, పంటపెట్టుబడి ఇస్తున్న బిఆర్ఎస్ కావాలా..?
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**గీసుగొండ, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీ కావాలా ? మోటార్లను మీటర్లు పెట్టాలని చూస్తున్న బిజెపి పార్టీ కావాలా ? మూడు పంటలకు నీళ్ళిచ్చి, నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చి, పంట పెట్టుబడి అందించే బిఆర్ఎస్ కావాలా ప్రజలు ఆలోచించాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం గీసుగొండ మండలం శాయంపేట గ్రామంలో రైతువేధికలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ ఏడాది మార్చిలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన 870 మంది రైతులకు గాను రూ 65.50 లక్షల విలువచేసే నష్టపరిహారం చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అనాడు వ్యవసాయం దండుగ అన్న కాంగ్రెస్ పార్టీ నేడు మళ్ళీ వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలని అంటున్నది, వ్యవసాయ బావులకాడ మోటార్లకు మీటర్లు పెట్టాలని బిజెపి పార్టీ చూస్తుంది దీన్ని బట్టి చూస్తేనే తెలుస్తుంది రైతులపై వారికున్న

-మిగతా 2లో



### మత్స్యకారులకు అండగా

# తెలంగాణ ప్రభుత్వం

**-వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్**



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ అన్నారు. గురువారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని పెద్ద చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష 85 వేల రూపాయలు విలువగల మూడు లక్షల 22 వేల ఉచిత చేప పిల్లలను పెద్ద చెరువులో కలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణీకి కార్యక్రమానికి

-మిగతా 2లో



# మన్యంలో శరవేగంగా

# వ్యాప్తిచెందుతున్న విషజ్వరాలు

- మొరుమూరు గ్రామపంచాయతీలో డెంగ్యూతో ఇద్దరు మహిళలు మృతి
- డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియాలతో మృత్యు వాత పడుతున్న వైనం
- పనికిరాని ప్రభుత్వ వైద్యం
- ఆందోళనలో ఏజెన్సీ వాసులు

**వాజేడు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** ములుగు జిల్లాలో ఏజెన్సీ మండలమైన వాజేడు లో విష జ్వరాలు శరవేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్లతో మన్యం ప్రజలు మంచం పడుతూ కొంతమంది మృతి ఒడిలోకి చేరుకుంటు న్నారు. సాధా రణ జ్వరంతో మొదలై టైఫాయిడ్ లేదా మలేరియా గా రూపాంతరం చెంది అనంతరం డెంగ్యూ గా మారి మృత్యువు ఒడికి చేర్చుతున్నాయి. ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు అందుబాటులో పెద్ద ఆసుపత్రి గాని క్వాలిఫైడ్ వైద్యులు గాని లేకపోవడంతో మొదటి దశలో ఆర్ఎంపీ వైద్యులను ఆశ్రయించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన అక్కడ కూడా అరకొర సౌకర్యాలతో వైద్య సిబ్బంది కొరతతో సాధ్యమైనంతవరకు వైద్యం చేసి తర్వాత చేతులెత్తేసి జిల్లా కేంద్రాలలో గల దవాఖానకు పంపించేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. మండల కేంద్రంలో గల వైద్య బృందం గ్రామాలలో నామమాత్రపువైద్య శిబిరాలు నిర్వహించి చేతులు దులిపేసుకుం టున్నారనే చెప్పవచ్చు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఏజెన్సీ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి సాధించి అధునాతనమైన వైద్య సౌకర్యాలను కల్పించి ప్రజల ప్రాణాలను కాపాడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. కాగా మండలంలో గల మరుమూరు గ్రామపంచాయతీ పరిధిలో ఘనపురం గ్రామంలో గురువారం కుర్సం రజిని(35), మురుమూరు కాలనీలో నక్క మనీష (27) అను ఇద్దరు మహిళలు డెంగ్యూ జ్వరంతో మృత్యువాత పడినారు.

**ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యమే మృతికి కారణం అంటున్న రజిని భర్త .....**

రజనీ కి జ్వరం వచ్చిన మొదటి రోజు అందుబాటులో ఉన్న ఆర్ఎంపి వైద్యుని ఆశ్రయించి ఫలితం లేకపోగా రెండవ రోజు ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో గల ఏరియా ఆసుపత్రికి తరలించానని అక్కడ వైద్యులు మూడు రోజులు వైద్యం చేసిన ఫలితం లేదని, అక్కడ డాక్టర్లకు ఎంత మొరపెట్టుకున్నా ఏమి కాదు అంటూనే చివరి దశలో జిల్లా కేంద్రం ములుగు లో గల ఆసుపత్రికి పంపించారని, అక్కడ నమోదు చేసుకొని వైద్యం మొదలుపెట్టే సమయానికి నా భార్య చనిపోయిందని భర్త కుర్సం ఆంజనేయులు కన్నీరు మున్నీరయ్యారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మురుమూరు కాలనీలలో మృతురాలు నక్క అనసూయ ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా కేంద్రంలో అత్తవారింట్లో నివాసం ఉంటూ కొద్ది రోజుల క్రితమే జ్వరం లక్షణాలు ఉండడంతో ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయించి భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం, వరకు వెళ్లిన డెంగ్యూతో రక్త కణాలు క్షీణించి మృతి చెందిందని బంధువులు తెలిపారు.

3 గంటల కరెంట్ చాలన్న

# కాంగ్రెస్ కావాలా..?

**మొదటి పేజీ తరువాయి....** కపట ప్రేమ, వ్యవసాయం పై వారికిన్న అవగాహన నేడు తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ పాలనలో వ్యవసాయం ఒక పండుగల జరుగుతుంది. రైతులకు అందుబాటులో ఎరువులు, కల్తీ విత్తనాలకు స్వస్తి, పంట పెట్టుబడి, నాణ్యమైన 24 గంటల ఉచిత కరెంటు అందిస్తూ, రైతు సమస్యల పరిష్కారానికి రైతువేధికలు, రైతుబంధు కమిటీలను ఏర్పాటుచేసి, రైతు ఏ కారణంతోనైన మరణిస్తే ఆ కుటుంబానికి ఖర్మ జరిగెలోగ రైతు భీమాతో 5లక్షలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతును రాజును చేయడమే సిఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై, సిఎం కేసీఆర్ పై ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని, ప్రజలు ఎవరు తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింప చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అండగా...

**మొదటి పేజీ తరువాయి....** శ్రీకారం చుట్టారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో మత్స్యకారుల కష్టాలు తీరాయని తెలిపారు 100 శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నమని తెలిపారు. మత్స్యకారుల కోసం సొసైటీలు ఏర్పాటు చేసి హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని తెలిపారు. చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారుల కార్మికుల జీవితంలో ఆనందం నిందని తెలిపారు. 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, మత్స్యశాఖ ఏడిఈ విజయభారతి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శీలం పృథ్వీరాజ్, మాజీ అధ్యక్షులు పిట్టల కుమారస్వామి, నరసింహ రాములు, 66 డివిజన్ ప్రెసిడెంట్ పావుసెట్ శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విసం సురేందర్ రెడ్డి, చకిలం రాజేశ్వరరావు, చంద్రమోహన్, ముదిరాజ్ సంఘం సభ్యులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# కరీంనగర్‌లో ఆశీర్వాద సభ





**-అద్భుతమైన వాక్యాన్ని అందించిన దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ**

**ఎన్జీఓస్ కాలనీ, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** క్రీస్తు ఆరాధన కేంద్రం, జాన్ వెస్లీ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో గురువారం ఆశీర్వాద సభ జరిగింది. ఈ ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ అద్భుతమైన ఉనికి, శక్తివంతమైన వాక్యాన్ని అందించి దేవుణ్ణి స్తుతిస్తూ అనేకులైన ప్రజలను ఆశీర్వదించాడు. సమస్త మహిమ యేసు ప్రభువునకు చెందునని అన్నారు. ఈ ఆశీర్వాద సభ కు అధిక సంఖ్యలో విశ్వాసులు, ప్రజలు హాజరైనారు.





# పండుగలను మతసామరస్యంగా జరుపుకుందాం







**వరంగల్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** మతాలకు అతీతంగా మన పండుగలను మత సామరస్యంగా నిర్వహించుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రానున్న వినాయక చవితి, మిలాద్-ఉన్-నబి పండుగలను పురస్కరించుకోని సెంట్రల్ జోన్ పోలీసుల అధ్వర్యంలో శాంతి పరిరక్షణ కమిటీ సమావేశాన్ని బుధవారం ములుగు రోడ్డులోని వెంకటేశ్వర గార్డెన్స్ లో ఏర్పాటు చేసారు. ట్రై సిటికి చెందిన వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో పాటు, గణేష్ నవరాత్రి మండళ్ళ నిర్వహకులు పాల్గొన్న ఈ సామవేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ అన్ని మతాలకు చెందిన ప్రజలు సోదర భావంతో శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకుంటూ, మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలన్నారు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నచోటే అభివృద్ధి వేగంగా జరుగుతుందని ప్రజలు గుర్తించాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉన్నప్పటికీ ఏదేని చిన్న చిన్న సంఘటనలు జరిగితే వాటిని రాజకీయలకు ముడిపెట్టొద్దన్నారు. ఏ వర్గం వారికైనా ఇతరుల వలన ఇబ్బందికర సమస్యలు తలెత్తితే, పరిష్కారానికై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప స్వతహాగా వ్యవహరించకూడదన్నారు. ఇటీవల సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా అభ్యంతరకర పోస్టులు పెట్టి అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అట్టి పోస్టులను చూసినవెంటనే ప్రతిస్పందించకుండా, సంయమనం పాటిస్తు అట్టి పోస్టుల్లో నిజ నిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని,



అందుబాటులో వున్నసంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని ఒకవేళ ఉల్లంఘించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడు వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని. ఇదే సంస్కృతిని కోనసాగిస్తూ ఈసారి కూడా శాంతియుతంగా పండుగలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు, మత పెద్దలు సహకరించాలని కోరారు. ఈ సంవత్సరం నూతనంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులకు తప్పకుండా తెలియచేయాలని తెలిపారు. అందువలన మండపం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపే అవకాశం ఉంటుందని పోలీస్ గస్తీ నిర్వహిస్తామని తెలిపారు. గణేష్ మండపాల వద్ద భాధ్యత కలిగిన నిర్వహణ కమిటీ సభ్యులు, సీసీ కెమెరా ఏర్పాటు, షాట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్వహణ సభ్యులు పోలీసులకు సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి బారి, ఏసిపి లు బోనాల కిషన్, దేవిడ్ రాజు, జితేందర్ రెడ్డి, భోజరాజు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లతో పాటు మత పెద్దలు భద్రకాళి దేవస్థానం ప్రధాన పూజరి శేషు, తెలంగాణ అర్చన సంఘం అధ్యక్షుడు గంగు ఉపేందర్ శర్మ, కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా, మైనార్టీసెల్ సభ్యుడు దర్శన్ సింగ్, సామ్యూల్, అతీఖ్ రహమాన్, గణేష్ ఉత్సవ కమిటీ కో ఆర్డినేటర్ జైపాల్ రెడ్డి, ఉదయ్ కుమార్ మరికొందరు మత పెద్దలు పాల్గొన్నారు.

## మండలంలో ఇంటింటి జ్వర సర్వే లు



**వెంకటాపురం, నుగూరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** కలెక్టర్, డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు పిహెచ్సి ఏదిర సిబ్బంది అన్ని గ్రామాల్లో ఇంటింటికి జ్వరాల సర్వే నిర్వహించి, వెంకటాపురం, బోధపురం, దానవాయిపేటలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి వరుసగా 34,65,47 మందికి పరీక్షలు నిర్వహించి అందించినట్లు ఏదిర వైద్యాధికారి భవ్య ఒక ప్రకటనలో తెలిపారు. మలేరియా, డెంగ్యూ కోసం రక్త పరిశోధన పరీక్షలు, తదనుగుణంగా చికిత్స అన్ని సబ్‌సెంటర్‌లలో, ఫీల్డ్‌లోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్య విద్యను అందించినట్లు తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పిఎస్ లు, ఏఎన్ఎం లు, సూపర్‌వైజర్ లు, సహాయకులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో న్యాయవాది గూళ్ల అశోక్ కుమార్ మృతి

-నివాళులర్పించిన చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని

-సొసైటీ డైరెక్టర్ గూళ్ళ కవితకు పరామర్శ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** ప్రముఖ న్యాయవాది, నర్సంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీ, చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ గూళ్ల అశోక్ కుమార్ (52) అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్ధసాని సత్యనారాయణ రెడ్డి సొసైటీ డైరెక్టర్లతో కలిసి వెళ్లి అశోక్ కుమార్ మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి భార్య చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ గూళ్ళ కవిత, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట సొసైటీ డైరెక్టర్లు జంగిలి రాజు, మజ్జిగ రాంబాబు, ఇస్లావత్ గోపి, ఎడ్ల మంజుల నారాయణరెడ్డి, జున్నుతుల కవిత మహేందర్ రెడ్డి, బానోతు ఫూల్ శంకర్, మహమ్మద్ బషీర్, కంచ కోమల, మంచాల సరిత వెంకటేశ్వర్లు, సొసైటీ సీఈవో చిట్టె రవి, సంఘ సిబ్బంది సాదు కట్టారెడ్డి, మంచాల శ్రీనివాస్, మహమ్మద్ సలీం, గొట్టె ప్రవీణ్, కొలగాని రాఘవులు, మాసాడి రమేష్, జంగిలి ప్రదీప్, జాటోతు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలు బేజారు... బిఆర్ఎస్ జోరు...



**ఆత్మకూరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్‌లోకి వచ్చిన వారికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో యువతకు పెద్దపీట వేస్తామన్నారు. యువకులు ఉరిమే ఉత్సాహంతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పార్టీకోసం ప్రతి యువ కార్తకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. పార్టీలో చేరినవారు : చిలుకల నాగరాజు, ఎల్లబోయిన రాజు, మంతుర్తి సాయి, చిలుకల చేరాలు, వడ్డేపల్లి విష్ణు, మారబోయిన నాగరాజు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్పూర్ మండలం శివునిపెల్లి గ్రామంలో ఆర్యవైశ్య సంఘం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక గెస్ట్ హౌస్ వద్ద చేపట్టారు. గురువారం స్థానిక శివునిపెల్లి గ్రామంలోని గెస్ట్ హౌస్ వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులే కాకుండా వ్యాపారస్తులు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్శి కృష్ణారావు మాట్లాడుతూ మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్ద మొత్తంలో ఉన్నప్పటికీ అందులో 57 మంది సభ్యులు మాత్రమే ఒక కమిటీ వేసుకొని ప్రతి నెల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దీనికి వారి కుటుంబంలో తల్లిదండ్రులు చనిపోయిన వారి పేరు మీద ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అన్ని దానాలో కెల్లా అన్నదానం గొప్పదని మన పూర్వీకులు పెద్దలు చెబుతూ ఉంటారు అయితే ఎంతో సంపద కలిగిన వారు కూడా కొన్ని దానాలు చేయాలంటే వెనకడుతుంటారు కానీ స్టేషన్ ఘన్పూర్ మండలంలోని శివునిపెల్లి గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసి ప్రతినెల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దాతల సహకారంతో ఈ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. స్టేషన్ఘన్పూర్ పట్టణ ప్రజలే కాకుండా జఫర్గడ్, పాలకుర్తి, వర్ధన్నపేట, చిల్పూర్, ఘన్పూర్ ప్రజలు ఇక్కడికి వచ్చిన వారు తమ వ్యాపార పనులను ముగించుకొని మధ్యాహ్నం 12 గంటలకు భోజనం చేసి వెళతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైశ్య సంఘ సభ్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### వినాయక చవితి ఉత్సవాలకు

## పోలీస్ పర్మిషన్ తప్పనిసరి : ఎస్సై వెంకటేశర్‌రావు



**వాజేడు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** ములుగు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం, ఆదేశాలను సారం రాబోవు వినాయక చవితి పండగ ఉత్సవాలను జరుపుకునే వారు స్థానిక పోలీస్ స్టేషన్లో అనుమతులు కచ్చితంగా పొంది ఉండాలని వాజేడు మండల స్థానిక ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజే శారు. వినాయక విగ్రహాలు మండపాల లో పెట్టి ఉత్సవాలు జరపాలనుకునేవారు 5 అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి ఆ కమిటీ సభ్యుల వివరాలను క్రింద తెలిపిన (హెచ్‌టిటిపిఎస్:// పోలీస్‌ఈపోర్టల్.టిఎస్‌పోలీస్.జిఓవి.ఇన్/ఇండెక్స్.హెచ్‌టిఎం) లింకు ద్వారా సభ్యుల వివరాలు ఆన్లైన్లో పొందపరచి సదరు పోలీస్ స్టేషన్ కు వచ్చి అనుమతి పొందవలసి ఉంటుందని తెలియజేశారు. లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకొనబడుతుందని హెచ్చరించారు. ఉత్సవాలు జరపాలనుకునేవారు పోలీసువారి నియమాలను విధిగా పాటించాలని తెలిపారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలి. భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండవలెను. ఎవరికి వారు తగు భద్రతా ఏర్పాట్లు చేసుకొనవలెను. రాత్రి సమయాలలో పందిళ్ళు, మండపాలలో డబ్బులు, బంగారం లాంటి విలువైన వస్తువులు ఉంచరాదు. గణేష్ నిమజ్జనానికి చిన్నపిల్లలను తీసుకెళ్లరాదు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు కార్యనిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుంది. పండుగ రోజు నుండి నిమర్జనం వరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకే ఈ నిబంధనలను పొందపరిచామని తెలిపారు.

## 4వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె



**వెంకటాపురం, నుగూరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** వెంకటాపురం మండల కేంద్రంలో అంగన్వాడీ లు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అంగన్వాడీ లు అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కృషి చేశారని చిన్న పిల్లలకు విద్య అందించటం, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడం, గ్రామాల్లో, ఓటరు లను చేర్పించి ఓటు హక్కు కల్పించడం ఇటు వంటి పనులు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు కనీస వేతనం 26,000 వేలు రూపాయలు నెలకు ఇవ్వాలని, ఉద్యోగం భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు దావూద్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వాసు, రఘుపతి, సిఐటియు మండల కార్యదర్శి కట్ల చారి, అంగన్వాడీ నాయకులు మీనాకుమారి, ప్రేమకుమారి, అరుణకుమారి, సదాలమ్మ, ఎస్ఎన్ కుమారి, నంది వెంకటరమణ, సమ్మక్క, భిక్షావతి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఆబ్కారీ దాడులు
### -2500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



**వెంకటాపురం, నుగూరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** భూపాలపల్లి ఎక్సైజ్ సూపరిడెంట్ వేముల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం ఎక్సైజ్ సీఐ ఫకీర అధ్వర్యంలో వీరభద్రవరం సమీప అటవీ ప్రాంతం లో గల గుడుంబా స్థావరాల పై దాడులు చేయడం జరిగింది. ఈ దాడులలో 40 డ్రమ్స్ లో నిలవ ఉంచిన సుమారు 2500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో సబ్ ఇన్సపెక్టర్ వెంకన్న చందు మరియు సిబ్బంది నవీన్, తిరుపతి, నాగరాజు వీరన్న పాల్గొన్నారు.

## అంగన్ వాడీల ర్యాలీ



**వెంకటాపురం, నుగూరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** వెంకటాపురం మండల కేంద్రంలో ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ నాలుగో రోజు సమ్మె చేయటం జరిగింది. వారి సమస్యలను పరిష్కరించాలని సమ్మె శిబిరం నుంచి ఐసిడిఎస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐసిడిఎస్ కార్యాలయం నందు ఇవ్వడం జరిగింది. మా సమస్యల్ని ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని లేనియెడల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటి మండల కార్యదర్శి కట్ల నరసింహ చారి, అంగన్వాడి, నాయకులు మీనా కుమారి, అరుణకుమారి, ప్రేమకుమారి, ఎస్ఎన్వి కుమారి, సడలమ్మ, భిక్షావతి, నంది వెంకటరమణ, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం న్యూ సైన్స్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**హనుమకొండ సుబేదారి, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** న్యూ సైన్స్ డిగ్రీ, పిజీ కాలేజ్ హంటర్ రోడ్ వారి అధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వారి సహకారంతో కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ పాలకవర్గం సభ్యులు పుల్లూరి వేణుగోపాల్ మాట్లాడుతూ తల సేమియా పేషెంట్లకు అనునిత్యం చాలా రక్తం అవసరమని వారికోసం విద్యార్థులు రక్తదాన చేయడం అభినందనీయం అని పేర్కొంటూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం కర్తవ్యంగా భావించాలని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించి రెడ్ క్రాస్ సొసైటీ పక్షాన వారికి సర్టిఫికేట్ లనుఅందచేసి కళాశాల మేనేజిమెంట్ కు పాలకవర్గం తరుపున కృత్ఞతలు తెలియచేసినారు. ఈ రక్తదాన శిబిరంలో కళాశాల ప్రిన్సిపాల్ కమలాకర్, వైస్ ప్రిన్సిపాల్ మధుకర్ లతో పాటు విద్యార్థులు, రెడ్ క్రాస్ డాక్టర్ టి మదన్ మోహన్ రావు, బ్లడ్ డోనార్ మోటివేటర్ జి శ్రీనివాస్, రెడ్ క్రాస్ సిబ్బంది రక్తదాతలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల నాలుగో రోజు సమ్మెకు బీఎస్పీ మద్దతు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు భీమదేవరపల్లి మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు వారికి మద్దతుగా, బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు బస్సమల్ల రాజు ఆధ్వర్యంలో గురువారం నాలుగో రోజు సమ్మెలో బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జ్ ఎనగందుల శంకర్, సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు పులి నీరజ, హుస్నాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నడిగోటి నరేష్ హాజరై వారి సమస్యలు డిమాండ్లు తెలుసుకొని వారికి మద్దతుగా సమ్మెలో పాల్గొన్నారు. గత 48 సంవత్సరాల నుండి అంగన్వాడి సెంటర్ల లలో పనిచేస్తున్న టీచర్లను, ఆయాలను గత ప్రభుత్వాలు కాంగ్రెస్, తెలుగుదేశం, పార్టీలు మోసం చేసినట్టే, నేటి బిఆర్ఎస్ ప్రభుత్వం వారిని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించకుండా మోసం చేస్తుంది, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో ధర్నాలు చేసే అవసరమే ఉండదు అని చెప్పి ధర్నా చౌక్ లను ఎత్తివేసినారు, నీళ్లు, నిధులు, నియామకాలు మన ప్రాంత స్థానికులకే వస్తాయనే నినాదంతో అధికారం చేజిక్కించుకొని నేడు ఆ నినాదాన్ని తుంగలోతొక్కి అంగన్వాడీ టీచర్, హెల్పర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ సెక్రటరీలు, పారిశుద్ధ కార్మికులతో అదనపు బాధ్యతలు అప్పగిస్తూ వెట్టి చాకిరి చేపిస్తూ ఉద్యోగ హక్కులు, భద్రతలు కల్పించకుండా అన్యాయానికి గురి చేస్తున్నారు వెంటనే వారి వారి డిమాండ్లను పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

# ఎమ్మెల్యే పై బురదజల్లే రాజకీయాలు మానుకో



**పర్వతగిరి, సెప్టెంబరు 14, మనం న్యూస్ :** వరంగల్ గడ్డ ఉద్యమాల ఖిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు రాజకీయ విచక్షణ కలిగిన వారు మంచేంటో, చెడేంటో తెలుసుకో లేనివారు కారు, ఇక్కడకు వచ్చి బ్లాక్ మెయిళ్లు చేస్తాం వినకుంటే అక్రమ కేసులు పెడతామని మండల బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నేత ఏఆర్ నాగరాజు పై ధ్వజమెత్తారు. పర్వతగిరి మండల కేంద్రంలో కల్లెడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో పర్వతగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ అధ్యక్షత జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గురువారము హాజరై మాట్లాడారు. అతి తెలివితో మైండ్ గేమ్ ఆడతామంటే ఇక్కడ ఎవరి పప్పులు ఉడకవు, ఎన్నికల సమయంలో వచ్చి తర్వాత అడ్రస్ లేకుండా పోయిన వారిని ఎంతోమందిని చూసాం. ఓట్లు వస్తే చాలు డబ్బు సంచులు పట్టుకుని వచ్చిన ప్యారచూట్ నాయకులు మాకు కొత్తేంకాదు. ఇలాంటి వారికి బుద్ధిచెప్పి సాగనంపిన చరిత్ర మా వర్ధన్నపేట గడ్డది అని పేర్కొన్నారు. ఎన్కౌంటర్ స్పెషలిస్టు నాగరాజు ఒక్కటి గుర్తుపెట్టుకో .. నీ పిచ్చి కూతలు, డబ్బుల రాజకీయాలకు భయపడేవారు లేరిక్కడ, నీకు దమ్ము, ధైర్యం ఉంటే రాజకీయాలు రాజకీయాలలా చేయి అంతేకాని నీ అతితెలివి తేటలు, బ్లాక్ మెయిల్లు, బురద జల్లుడు చేష్టలు, ఆధారాలు లేని ఆరోపణలు మా నాయకుడిపై చేస్తే తగిన బుద్ది చెబుతాం అని మండిపడ్డారు. నీ రక్త చరిత్ర మొత్తం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు తెలుసు ఎన్నో కుటుంబాలు నీవల్ల రోడ్డున పడ్డాయి. ఆనాడు అధికారం మాటున నీవు చేసిన తప్పుడు ఎన్కౌంటర్ల వల్ల ఎంతో మంది నేటికి బాధితులుగా ఉన్నారు. అసలు నీకు సీపీ ఉద్యోగం ఎట్లా వచ్చింది ? ఆక్జలరీ ప్రమోషన్ వల్ల కాదా ? ఆక్జిలరీ ప్రమోషన్ ఎందుకు ఇస్తారో ? బహిరంగంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాటి సమైక్య పాలకుల చేతిలో కీలుబొమ్మగా మారి సాకులు చూపి ఎన్ కౌంటర్లు చేసి ఎన్నో కుటుంబాల ఉసురు పోసుకున్నందుకు, వారి కుటుంబాలను రోడ్డున పడేసినందుకు, తప్పుడు పనులు చక్కగా చేసే టాలెంట్ ఉందని మెచ్చికదా నీకు ఆగ్జిలరీ ప్రమోషన్ ఇచ్చింది. నువ్వు ఎస్ఐ గా, సీఐ గా, ఏసీపీ గా పనిచేస్తున్నప్పుడు అనుమానితుల పేరిట ఎంతో మంది అనాయకులను పోలీసు స్టేషన్లలో నిర్బంధించి దర్జాగా వారింటికి వెల్లి మహిళలను బెదిరించి, లోబర్చుకున్న నీచ, నికృష్ట చరిత్ర నీది. మీవల్ల ఎన్నో కుటుంబాలు విడిపోయాయి. నీవు ఎక్కడ పనిచేసినా "ప్రైవేటు" గెస్టు హౌజులు ఎందుకు పెట్టుకున్నావు. ఒక అధికారికి ప్రైవేటు అవసరమేంటి ? డిసిపి గా పనిచేస్తుండగా ఆకస్మికంగా ఎందుకు బదిలీ జరిగిందో సమాధానం చెప్పు. ఆఫీసులో ఉండాల్సిన అధికారి సుబేదారి ప్రాంతంలో గెస్టు హౌజులో సెటిల్మెంట్లు చేస్తున్నావని, బెదిరిస్తున్నావని బాధితుల ఫిర్యాదుపై కదా నిన్ను సాగవంపింది. నిన్ అక్రమ మార్గాల్లో ప్రమోషన్లు పొందేందుకు ప్రజాప్రతినిధుల వద్ద పొర్లు దండాలు పెట్టి నేను గొప్పవాణ్ని అనేందుకు సిగ్గుండాలె అని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోన్ జయగిరి, దేవన్నపేట, తరాలపల్లి, భట్టుపల్లి తదితర గ్రామాల్లో పోలీసు అధికారిగా ఒక మనిషిగా చేయకూడనివన్నీ చేశావు. అన్నంలో నీళ్లుపోసి, బియ్యంలో కిరోసిన్ పోసిన చరిత్ర హీనుడవు. వరంగల్ జిల్లాలో చేసిన తప్పుడు పనులతో ఇక్కడ నీ పప్పులు ఉడకవని నిజామాబాద్ వెల్లి నువ్వు చేసిన తప్పుడు పనులు, నీవల్ల, నీ కొడుకు వల్ల రోడ్డున పడ్డ వారంతా రెడీగా ఉన్నారు బిడ్డా%గా%.. నీ సంగతేంటో తెల్చటానికి వర్ధన్నపేట ప్రజానీకం ఎదురుచూస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, ఎంపిటిసి మాదుగుల రాజు, జడ్పీ కో ఆప్షన్ ఎండి సర్వర్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి , రావూరు మాజీ సర్పంచ్ బానోత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# పంట నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





**గీసుగొండ, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** గీసుగొండ మండలం ఊకల్ హవేలీ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో ఈ ఏడాది మార్చి నెలలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన 974 మంది రైతులకు గాను రూ 78.59 లక్షల విలువచేసే నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్, రైతుబందు చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్ట పరిహారం రైతులకు అందించిన ఏకైక సిఎం కేసీఆర్

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**



**వరంగల్, సెప్టెంబర్ 14, మనం ప్రతినిధి :** అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 544 మంది రైతులకు గాను రూ 80.38 లక్షల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుకు పంటకు పెట్టుబడి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనది, రైతు రాజ్యం తేవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిచేస్తున్నారు, గత 10 సంవత్సరాల క్రితం తెలంగాణ ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో ప్రజలు గమనించాలి, ముఖ్యంగా యువత తెలుసుకోవాలి. రైతులు అకాల వర్షాలకు పంట నష్టపోతే నష్ట పరిహారం గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వలేదు రైతులను పట్టించుకోలేదు. రైతు కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కాబట్టే నేడు మార్చి నెలలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు పది వేలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని అన్నారు.మన రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలలో లేవని పేర్కొన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు వాళ్ళు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేసి మాట్లాడాలని సూచించారు. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంతో రాష్ట్రంలో ప్రతి గ్రామం అభివృద్ధిలో పరుగులు పడుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడూ ప్రజల కష్టాలు, గ్రామాల అభివృద్ధినీ పట్టించుకోలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీల అడ్రస్ రాష్ట్రంలో గల్లంతవడం ఖాయమని, సిఎం కేసీఆర్ హ్యాట్రిక్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, సొసైటీ, మార్కెట్, రైతుబంధు చైర్మన్లు, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద వాడికి ఇంటి జాగా ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే

**సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి**



**వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** ఇంటి జాగా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి ద్వారా 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇచ్చి ఇంటి నిర్మాణం చెప్పటాలని సీపీఎం రాష్ట్ర కమటీ సభ్యులు సూడి కృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పింది కాబట్టే సిపిఎం ప్రజల పక్షాన పోరాడుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అన్నారు. వాజేడు రెవిన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 11 లో నిరుపేదలు గుడిసెలు పోరాటం నాలుగో రోజు చేరుకోగా పోరాట శిబిరాన్ని కృష్ణారెడ్డి సందర్శించి వారితో మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఓట్లకోసం హామీలమీద హామీలు ఇచ్చి గెలిచాక హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తున్నారు అని, మోసం చేయటం ప్రభుత్వాలా వంతు.. మోసపోవటం పేద ప్రజల వంతు అవుతుందని.. ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు పేద ప్రజల పక్షాన సిపిఎం... ఎర్ర జెండా అండగా ఉంటుందని వారుమాట్లాడుతూ అన్నారు. ఈ ఇంటి జాగా పేదలకు దక్కే వరకు సిపిఎం ఎర్ర జెండా పోరాడుతుందని ఎర్రజెండా పట్టుకొని ప్రతి పేద వాడు ముందుకు సాగాలని కృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుంట పేదలు ఇంటి జాగా కోసం వచ్చే పోరాట పటిమ చూస్తుంటే ఇంటి జాగా ఎంత సమస్యగా ఉందొ అర్థం అవుతుందని అన్నారు. మండలంలో ఉన్న తహసీల్దార్, ఇతర అధికారులు గుర్తించి ఇంటి జాగా ఇవ్వాలని వారు మాట్లాడుతూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, ఎండి దావుద్, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు గుగ్గిళ్ళ దేవయ్య, జెజ్జరీ దామోదర్, బచ్చల కృష్ణబాబు, గొంది రాజేష్, పూనెం కృష్ణబాబు, బత్తుల సంతోష్, తోలేం ముత్తయ్య, దుబ్బ లలిత, పాయం కుమారి, ఎట్టి విద్యాసాగర్, యలం చిరంజీవి తదితరలు పాల్గొన్నారు.

# కులవృత్తులకు పెద్దపీట : ఎంపీపీ గోవర్ధన్



**నర్మెట్ట, సెప్టెంబర్ 14, మన న్యూస్ :** 10 సంక్షేమ పథకాలు అమలు చేసి సబ్బండ వర్గాలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తులకు జీవం పోసారని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి మాలోతు శ్రీనివాస్ జెడ్పి కోఆప్షన్ ఎండి గౌస్ అన్నారు. మండలంలోని మల్లన్నగండి రిజర్వాయర్లో గురువారం 2 లక్షల చేప పిల్లలను వదిలిన సందర్భంగా వారు మాట్లాడుతూ కులవృత్తులు అంతరించిపోతున్న సమయంలో వాటి ప్రాముఖ్యతను గుర్తించిన కేసీఆర్ చేనేత, గొల్ల, కురుమ, మత్స్య కార్మికులకు అండగా నిలిచి పూర్వవైభవం తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ నాగులు, వైస్ ఎంపీపీ మంక నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, కోఆర్డినేటర్ నీరటి సుధాకర్, మత్స కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి, మండల సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి, భూక్య శ్రీను, పావని జయరాం, జ్వాలా, సేత కిషన్, ముదిరాజ్ మహాసభ ప్రచార జిల్లా కార్యదర్శి వంగల గోవర్ధన్, పండుగ మల్లేశం, కుంటి కమలాకర్, గజ్జల విజయకుమార్, బబ్లు తదితరులు పాల్గొన్నారు...

**టిఆర్ఎస్ లో బయటపడిన వర్గ పోరు ...**

గురువారం మల్లన్న గండిలో నిర్వహించిన చేప పిల్లల పంపిణీకార్యక్రమంలో బిఆర్ఎస్ లోని అంతర్గత వర్గ పోరు వేదికగా మారింది చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి రావలసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చివరి నిమిషంలో కార్యక్రమం రద్దు చేసుకోవడంతో స్థానిక నాయకులు కార్యక్రమాన్ని నిర్వహించారు కాగా ఎంపీపీ గోవర్ధన్, జెడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్, పార్టీ మండల కోఆర్డినేటర్ నీరటి సుధాకర్, అధ్యక్షుడు రామిని శివరాజ్, శ్రీను, శ్వేతా కిషన్, కిరణ్ అధికారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అదే సమయంలో అక్కడికి చేరుకున్న నాగిరెడ్డి పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతకింది సురేష్, నర్మెట్ట సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి తాము రాకుండానే కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారు అంటూ నిలదీయడంతో వాతావరణ ఒక్కసారిగా వేడెక్కింది కొద్ది రోజులుగా నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గ పోరు గురువారం బయటపడటంతో అధికారులు నాయకులు విస్తు పోయారు.

## కారు ను ఢీ కొట్టిన బొలెరో వాహనం

**-ఒకరు మృతి**



**తాడ్వాయి, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** ములుగు జిల్లా తాడ్వాయి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు ను బొలెరో వాహనం ఢీ కొట్టడంతో రాంకుమార్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు, ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని ములుగు ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఖమ్మం నివాసి, హైద్రాబాద్ నుండి ఏటూరునాగారం వస్తుండగా తాడ్వాయి సమీపంలో ప్రమాదం చోటు చేసుకుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సిద్ధార్థలో ఘనంగా హిందీ భాషా దినోత్సవం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో చైర్మెన్ కంది గోపాల్ రెడ్డి హిందీ పండిట్ లు రమేష్, పద్మ లతో కలిసి కేక్ కట్ చేసి హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కరుణాకర్ రెడ్డి, టీచర్లు బొనగాల రమేష్, వల్ల వేణు, కిషన్, వెంకటేశ్వర్లు, అల్లం రవి, వీరాచారి, కృష్ణమోహన్, రమేష్, ముదురు పద్మ, కుండే రోజా రాణి, లావణ్య, కవిత, రజిత, రోజా, స్రవంతి, దివ్య జ్యోతి, సంధ్య పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి అరెస్టుకు నిరసనగా బిజెపి ధర్నా



**పరకాల, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ గురువారం పరకాల పట్టణం లో పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పాత ఏటీఎం సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరాపార్క్ వద్ద శాంతియుతంగా 24 గంటల నిరాహార దీక్ష చేస్తోన్న బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని పోలీసులు బుధవారం సాయంత్రం అరెస్ట్ చేయడం టిఆర్ఎస్ పార్టీ పతనానికి నాంది అని అన్నారు. గురువారం ఉదయం వరకు దీక్ష చేస్తానని ఆయన చెప్పగా, పోలీసులు మాత్రం టిఆర్ఎస్ కార్యకర్తలాగా వ్యవహరించి ఆయన దీక్షను భగ్నం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలన సాగుతుందని, నిరంకుశ పాలన అంతం చేయాలంటే మరో ఉద్యమానికి తెలంగాణ ప్రజలు సిద్ధం కావాలని, నిజాం నిరంకుశ పాలనలాంటి కెసిఆర్ పాలనను అంతం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే బిజెపి పార్టీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంతిలాల్, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు పాలకుర్తి తిరుపతి, బిజెపి సీనియర్ నాయకులు పోశెట్టి శ్రీనివాస్, దంచనాల సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగరావు, బిజెపి నాయకులు చిలువేరు చిరంజీవి, మంద రామేశ్వర్, బండారి కృష్ణ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్గదర్శి సేవా సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నన్నపునేని





**వరంగల్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** వరంగల్ ఉర్సు గాంధీనగర్ లోని మార్గదర్శి సేవా సంఘం వారి వార్షికోత్సవం నూతన భవన ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్గదర్శి సేవా పరపతి సంఘం దినదినాభివృద్ధి చెంది అన్ని వర్గాల వారికి ఆదర్శప్రాయంగా నిలిచి సమిష్టి కృషితో సేవాభావంతో, అంకితభావంతో ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ 22 సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా మార్గదర్శి సేవా సంఘం సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. మార్గదర్శి సేవా పరపతి సంఘానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపల్ల రవి, మాజీ కార్పొరేటర్ పిఏసిఎస్ చేర్మెన్ కేడల పద్మ జనార్దన్, డివిజన్ అధ్యక్షులతో పాటు సేవా సంఘం అధ్యక్షులు గడ్డం మహేందర్ ఉపాధ్యక్షులు ఖుర మహేష్ కార్యదర్శి సాజిత్ అలీ, సహాయ కార్యదర్శి బూర రవి, క్యాషియర్ ఆడెపు రఘు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## సమన్వయంతో పనిచేస్తే నేరాల నియంత్రణ మరింత సులభం

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్



**వరంగల్, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** పోలీసులు ఇతర రాష్ట్రాలకు చెందిన పోలీసులతో సమన్వయంతో పనిచేస్తే నేరాల నియంత్రణ సాధ్యపడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. వరంగల్ కమిషనరేట్ కొద్ది రోజుల క్రితం జరిగిన వరుస అపార్టమెంట్ల చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టుతో పాటు, వారి నుండి 2 కోట్ల విలువైన రెండు కిలోల పైగా బంగారాన్ని అభరణాల స్వాధీనం చేసుకోవడం వరంగల్ పోలీస్ కమిషనరేట్ దర్యాప్తు బృందానికి పూర్తి సహకారాన్ని అందించి నిందితులను పట్టుకోవడం కీలకంగా నిలిచిన కర్నూలు జిల్లా నాల్గవ పట్టణ ఇన్స్పెక్టర్ శంకరయ్యతో పాటు స్టేషన్ కానిస్టేబుళ్ళు శ్రీనివాస్, నాగరాజులను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ అంతరాష్ట్ర నేరస్థులను పట్టుకోవడంలో ప్రధాన భూమిక పోషించిన ఇన్స్పెక్టర్ శంకరయ్యతో పాటు వారి సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, సంచలన కేసుల్లో నిందితులను ఎంత తక్కువ సమయంలో అరెస్టు చేస్తే ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం పెరుగుతుందని. అలాగే ఇరుగు పొరుగు జిల్లాలు, రాష్ట్రాలకు చెందిన పోలీసులు నేరస్థుల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా ఎలాంటి నేరస్థులపై పట్టుకోవడం చాలా సులభమవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్, క్రైమ్స్ ఏసిపి మల్లయ్య, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, సూర్యప్రసాద్, శంకర్ నాయక్, కరుణాకర్ పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి అరెస్టుకు నిరసనగా బిజెపి ధర్నా



**పరకాల, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ గురువారం పరకాల పట్టణం లో పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పాత ఏటీఎం సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరాపార్క్ వద్ద శాంతియుతంగా 24 గంటల నిరాహార దీక్ష చేస్తోన్న బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని పోలీసులు బుధవారం సాయంత్రం అరెస్ట్ చేయడం టిఆర్ఎస్ పార్టీ పతనానికి నాంది అని అన్నారు . గురువారం ఉదయం వరకు దీక్ష చేస్తానని ఆయన చెప్పగా, పోలీసులు మాత్రం టిఆర్ఎస్ కార్యకర్తలాగా వ్యవహరించి ఆయన దీక్షను భగ్నం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలన సాగుతుందని, నిరంకుశ పాలన అంతం చేయాలంటే మరో ఉద్యమానికి తెలంగాణ ప్రజలు సిద్ధం కావాలని, నిజాం నిరంకుశ పాలనలాంటి కెసిఆర్ పాలనను అంతం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే బిజెపి పార్టీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి జయంతిలాల్, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు పాలకుర్తి తిరుపతి, బిజెపి సీనియర్ నాయకులు పోశెట్టి శ్రీనివాస్, దంచనాల సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగరావు , బిజెపి నాయకులు చిలువెరు చిరంజీవి, మంద రామేశ్వర్, బండారి కృష్ణ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్లా పరామర్శ



**గీసుగొండ, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** గీసుగొండ మండలం కోనాయిమాకుల గ్రామంలో కొద్దీ రోజులక్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన డోలే రమేష్ ని, అనారోగ్యంతో భాదపడుతున్న పోలీస్ బాబురావు ని స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారిరువురి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల అధ్యక్షులు వీరగోని రాజకుమార్, జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు, సర్పంచ్ డోలే రాధాబాయి చిన్ని, నాయకులు మార్గం రాజు, రాజేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అరూరి



**వరంగల్ మామునూరు, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 43 వ డివిజన్ మామూనూరు గ్రామానికి చెందిన బెటాలియన్ డిఎస్పి మన్నే బిక్షపతి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, 44 వ డివిజన్ అల్లిపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి చందర్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన అనంతరం అదే గ్రామానికి చెందిన ముప్ప శారద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించారు. ఎమ్మెల్యే గారి వెంట స్థానిక డివిజన్ కార్పొరేటర్ డివిజన్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు...

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ పరామర్శ



**పర్వతగిరి, సెప్టెంబర్ 14, మనం న్యూస్ :** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన దేశినేని రాధమ్మ మృతి చెందగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి మృతురాలి కుటుంబ సభ్యులను పర్వతగిరి గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు పరామర్శించారు. సర్పంచ్ వెంట ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్ బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, వీరితో పాటు జూలపెల్లి రాంచందర్ రావు, చింటకుంట్ల మల్లిఖార్జున్, చెవులపెల్లి చలపతిరావు, ఇజ్జగిరి గణేష్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్ అర్షం కుమార్ తదితరులు పాల్గొన్నారు.